TELTEL/12233

# మన ప్రజాప్రతినిధి

దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి

7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 61 బుధవారం, డిసెంబర్ 25 2024, పేజీలు - 4 వెల : 2/- https://epaper.manaprajaprathinidhi.com PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH




## 8న వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుపై తొలిసారి సమావేశం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 24:** 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే నెల 8న తొలిసారి సమావేశం కానుంది. కమిటీ ఛైరపర్సన్ తోపాటు సభ్యులు అంతా ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సమావేవం అజెండాకు సంబంధించిన వివరాలను కేంద్ర న్యాయ శాఖ కమిటీ సభ్యులకు తెలియజేయనుంది. జనవరి 8న ఉదయం 11 గంటలకు సమావేశం మొదలుకానుంది. ఈ విషయాన్ని కమిటీ జాయింట్ సెక్రెటరీ గుండా శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా మీడియాకు వెల్లడించారు. 129వ రాజ్యాంగ సవరణ బిల్లుపై, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే జనవరి 9న తొలిసారి సమావేశం కానుందని, సభ్యులందరూ సమావేశానికి హాజరు కావాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అంబేడ్కర్‌ను అవమానించిన

# అమిత్‌షాను తొలగించాలి

### • ఖమ్మం నిరసన కార్యక్రమంలో భట్టి డిమాండ్

**/ఖమ్మం,డిసెంబర్24:** అంబేద్కర్ అవమానించిన, ఈ దేశ రాజ్యాంగాన్ని అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలోనూ అమిత్ షా వాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ నిరసన ర్యాలీ నిర్వహించింది. నిరసన ర్యాలీలో రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అమిత్ షా వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయన్నారు. నిండు సభలో ఈ దేశ రాజ్యాంగాన్ని దేశానికి మార్గదర్శకులుగా నిలిచిన అంబేద్కర్‌ను అవమానించిన అమిషాపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచంలో భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్నదంటే అందుకు ఈ దేశ రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పుకొచ్చారు. అంబేద్కర్ వంటి మహనీయులు.. ఈ దేశంలో ప్రతి ఒక్క పౌరుడు గర్వంగా తిరిగేలా స్వేచ్ఛగా జీవించేలా రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. కుల మతాలకతీతంగా ప్రాంతాలకు అతీతంగా నేడు దేశంలో ప్రతి ఒక్క



పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తున్నారని.. ఇందుకు మన రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పారు. ఈ హక్కులను కాల రాయాలని ఈ రాజ్యాంగాన్ని ఉల్లంఘించాలని భారతీయ జనతా పార్టీ ఎన్నో కుట్రలు కుతంత్రాలు చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపైన దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతోందన్నారు. ఈ దేశానికి హోం మంత్రిగా ఉండి బాధ్యతారహితంగా వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాపై వెంటనే చర్యలు తీసుకోవాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.

## నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

### కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు



**/విశాఖపట్టణం,డిసెంబర్24:** పశ్చిమ మధ్య, దానిని ఆనుకొని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. దక్షిణ కోస్తా, ఉత్తర తమిళనాడు తీరాల వెంబడి ఈ అల్పపీడనం కొనసాగుతోంది. రాగల 24 గంటలలో నైరుతి బంగాళాఖాతం, దానిని నానుకొని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో బలహీనపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు కురవనున్నాయి. నేడు అల్లూరి అనకాపల్లి, కాకినాడ, పశ్చిమగోదావరి, ఏలూరు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాలలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు

వివరాలు 2లో

## కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి
- మొబైల్ యాప్‌లో లబ్దిదారుల పేర్లు నమోదు
- గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్24:** కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించనున్నట్టు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల సర్వేలో వేగం పెరిగిందని, ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి చేసి మొబైల్ యాప్ లో నమోదు చేసినట్లు వెల్లడించారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వెబ్‌సైట్, టోల్ ఫ్రీ నంబరు అందుబాటులోకి తీసుకొస్తామని పొంగులేటి చెప్పారు. జిల్లాకు ఒక ప్రాజెక్టు డైరెక్టర్‌ను నియమించినట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినప్పటికీ నాలుగేళ్లలో 20లక్షల ఇళ్లు నిర్మించి తీరుతామని మంత్రి పునరుద్ఘాటించారు. హిమాయత్‌నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి సమీక్ష నిర్వహించారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ డిపార్ట్ మెంట్‌ను పూర్తిగా పక్కకు పెట్టిందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

వివరాలు 2లో



2లో

## అసెంబ్లీలో సమస్యలే లేనట్లు..పుష్పపై చర్చా?

- రేవంత్ తీరుపై మండిపడ్డ ఎంపి రఘునందన్



5లో

## క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

- రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

## హైకోర్టులో కెసిఆర్, హరీష్ రావులకు ఊరట

- మేడిగడ్డపై భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులు కొట్టివేత
- విచారణ జనవరి 7కు వాయిదా



**/హైదరాబాద్,డిసెంబర్24:** బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులకు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టులో ఊరట లభించింది. ఈ మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను సస్పెండ్ చేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా భూపాలపల్లి కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు సరైనవి కావని హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఫిర్యాదుదారుడు నాగవెల్లి లింగమూర్తికి నోటీసులు జారీ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కూలిన ఘటనపై భూపాలపల్లి జిల్లా కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్‌పై విచారణ జరుగుతుండగా.. తాజాగా ఆ నోటీసులను సస్పెండ్ చేస్తూ

వివరాలు 2లో

## ధరలపై ప్రభుత్వం

# కుంభకర్ణ నిద్ర

### • ఎక్స్ వేదికగా మండిపడ్డ రాహుల్



**న్యూఢిల్లీ,డిసెంబర్24:** ధరలు పెరుగుతున్నా పట్టించుకోవడం లేదంటూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పెరుగుతున్న ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం కుంభకర్ణుడిలా నిద్ర పోతోందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. 'కొన్ని రోజుల క్రితం స్థానిక కూరగాయల మార్కెట్‌కు వెళ్లాను. అక్కడ సామాన్యులను కలిసి మాట్లాడాను. పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న చిన్న విషయాలకు వారు రాజీ పడాల్సి వస్తుంది. గతంలో రూ.40 ఉండే కిలో వెల్లుల్లి ధర ప్రస్తుతం రూ.400 పలుకుతోంది. ఇలా ధరలు పెరిగిపోతుంటే.. ప్రజలు ఇంక పొదుపు ఏం చేయగలుగుతారు. ద్రవ్యోల్బణం పెరగడం తో సామాన్యుడి వంట గది బ్జడెట్ వారి చేయి దాటిపోతోంది. కేందప్రభుత్వం ధరలను నియం త్రించకుండా.. కుంభకర్ణుడిలా నిద్రపోతోంది' అని విమర్శించారు. రాహుల్ గాంధీ ఇటీవల గిరినగర్‌లోని కూరగాయల మార్కెట్‌ను సందర్శించారు. అక్కడ సామాన్యులతో ధరల పెరుగుదలపై చర్చించారు. అంతేకాకుండా దానివల్ల వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ధరలు పెరగడంతో ఆహారపు అలవాట్లను మార్చుకోవాల్సి వస్తుందని ఈసదర్భంగా కొందరు మహిళలు రాహుల్‌కు తెలిపారు. దీనికి సంబంధించిన వీడియోను ఆయన ఎక్స్ వేదికగా పంచుకున్నారు.

## పోలీసు విచారణకు హాజరైన అల్లుఅర్జున్




**/హైదరాబాద్,డిసెంబర్24:** సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో ప్రముఖ హీరో అల్లు అర్జున్ మంగళవారం చిక్కడపల్లి పోలీసుల ముందు విచారణకు హాజరయ్యారు. ఉదయం 11 గంటలకు పీఎస్‌కు చేరుకున్న బన్నిని తొక్కిసలాట ఘటన.. అనంతరం జరిగిన పరిణామాలపై పోలీసులు విచారిస్తున్నారు. గంటన్నర్నకుపైగా విచారణ కొనసాగుతోంది. అడ్వొకేట్ అశోక్ రెడ్డి, ఏసీపీ రమేశ్, ఇన్‌స్పెక్టర్ రాజునాయక్

వివరాలు 2లో

# కళ్యాణ కట్టలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు న్యాయం చేయండి

### నాయి బ్రాహ్మణ సభ్యులు ప్రభుత్వ విప్ కు వినతి పత్రం



**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల :** వేములవాడ అర్బన్ రూరర్ నాయి బ్రాహ్మణ సభ్యులు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం రెండో కళ్యాణకట్ట. పనిచేస్తున్న నాయి బ్రాహ్మణలు టికెట్ కమిషన్ కోసం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కు మంగళవారం నాయి బ్రాహ్మణులు వినతి పత్రం అందజేరు. ఈ సందర్భంగా వీలైనంత త్వరగా ఆలయ ఈవో తో మాట్లాడి రెండో కళ్యాణ కట్ట సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దేవస్థానం వారు ఆర్సీ నెం ఏ2/19/2014 తేది: 30-01-2014 న ఇచ్చిన పత్రిక ప్రకటన ప్రకారముగా మా యొక్క పూర్తి వివరాలు కులధృవీకరణ పత్రములను, జతచేసి దేవస్థానం కార్యాలయంలో అప్పచెప్పడం జరిగింది. తలనీలాల టెండరుకు ముందు మమ్ముల్ని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్తానం అధికారుల పిలుపు మేరకు దరఖాస్తు చేసుకున్నవారు దేవస్థానమునకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా 2వ కళ్యాణ కట్టలో తలనీలాలు తీయుట జరుగుతుంది. వచ్చిన వారందరూ కలిసికట్టుగా ఉ%శీ%డి నాయిబ్రాహ్మణ సేవాసంఘం రూరల్, అర్బన్ వేములవాడగా ఏర్పడడం జరిగింది. కావున ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పెద్దపెల్లి నరసయ్య, ప్రధాన కార్యదర్శి కళ్యాణ లక్ష్మణ్, ఉపాఅధ్యక్షులు కోత్వాల్ నరసింహులు, గడ్డం తిరుపతి, గడ్డం నరేష్, కోశాధికారి వెలిశాల తిరుపతి, సూత్రం శ్రీనివాస్, ఓరగంటి శ్రీశైలం, వడ్నాల తిరుపతి, గంగిపేల్లి రవి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :** హత్య కేసులో ఆరుగురు నిందుతులకు జీవిత ఖైదు శిక్ష, మరొకరికి ఐదు సంవత్సరాలు శిక్ష పడేలా సాక్ష్యాధారాలు సేకరించి పకడ్బందిగా చర్యలు చేపట్టిన పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించి రివార్డ్ అందజేశారు. 2019 సెప్టెంబర్ 10 న రాజకీయ వివాదాల కారణంగా పెనుబల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రహ్మాళకుంటలో జరిగిన హత్య కేసులో ఆరుగురికి జీవిత ఖైదు, రూ.10 వేల జరిమానా, ఒకరికి ఐదేళ్ల జైలుశిక్ష రూ.5 వేల జరిమానా విధిస్తూ సత్తుపల్లి కోర్టులో జిల్లా ఆరో అదనపు న్యాయమూర్తి ఎం. శ్రీనివాస్ ఇటీవల తీర్పు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఈరోజు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్తులింగయ్య, ఎస్సై వేంకటేశ్ , సిఐలు టి.రవికుమార్ , కరుణాకర్, ఎస్సై నాగరాజు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అబ్దుల్ బాషా, కోర్టు డ్యూటీ ఆఫీసర్ (కానిస్టేబుల్ ) గిరి, హెూంగార్డు సురేష్ బాబు అభినందించారు.

# హ్యాండ్ శానిటైజర్ పెల్లి వ్యక్తులకు గాయాలు




**మన ప్రజా ప్రతినిధి మద్దూరు డిసెంబర్ 24 నారాయణపేట జిల్లా:** మద్దూరు మండల కేంద్రంలో మ్యాతరి భాస్కర్ (24) తండ్రి కిష్టప్ప క్రిస్మస్ పండుగ సందర్భంగా ఇల్లు శుభ్రం చేసే క్రమంలో ఇంట్లో ఉన్న చెత్తను వ్యర్థ సామాన్లను బయటకు పడవేసి ఇంటిలో ఉన్న 5 లీటర్ల డబ్బా లో ఉన్న హ్యాండ్ శానిటైజర్ బయటికి పడవ వేయడంతో డబ్బా పేలి అందులో ఉన్న శానిటైజర్ పక్కనే ఉన్న డబ్బు ప్రవీణ్ (13) తండ్రి సాయిలు, మోనాపురం రాజేష్ (14 )తండ్రి రాములు, యువకులపై పడి తీవ్ర గాయాలు అయ్యాయి శారిటైజర్ పెలి కళ్ళల్లో పడింది మరియు ముఖాలపై చేతులపై తల వెంట్రుకలు కూడా కాలిపోయాయి మరియు ప్రైవేట్ పార్ట్స్ కూడా తీవ్ర గాయాలయ్యాయి పేలిన శబ్దానికి సుమారు ఒక కిలోమీటర్లు వరకు శబ్దం వినిపించడంతో ఇళ్లల్లో ఉన్న ప్రజలు భయంతో పరిగెత్తారు. పక్కనే ఉన్న పోలీస్ స్టేషన్ సిబ్బందికి శబ్దం విని సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. మద్దూర్ లో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స చేస్తూ కళ్ళకు తీవ్ర గాయాలు అవడంతో మెరుగైన చికిత్స కొరకు నారాయణపేట జిల్లా ఏరియా ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించారు.

# ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

### ఏడుపాయాలలో ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ జిల్లా ప్రజా ప్రతినిధి జి నర్సింలు :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఏడుపాయల్లో ముఖ్యమంత్రి పర్యట ఏర్పాట్లను పరిశీలిస్తూ ఇలాంటి లోటుపాటు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేసి బార్కెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. హెలిపాడ్ దిగే ప్రదేశాన్ని పరిశీలించారు. ఏడుపాయలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ముఖ్యమంత్రి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12:40 గంటలవరకు మెదక్ పర్యటన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం పలకాలి

**ముఖ్యమంత్రి రాకతో మెదక్ జిల్లా అభివృద్ధిలో మరింత ముందుకు వెళుతుంది**
**ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి**
**ఏడుపాయాలలో ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లలో మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు**

**మెదక్ జిల్లా ప్రజా ప్రతినిధి జి నర్సింలు:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మెదక్ జిల్లా ప్రజలు ఘన స్వాగతం పలికి , పర్యటన విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రోహిత్ రావ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఏడుపాయల్లో ముఖ్యమంత్రి పర్యట ఏర్పాట్లను పరిశీలిస్తూ ఏలాంటి లోటుపాటు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేసి బార్కెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. హెలిపాడ్ దిగే ప్రదేశాన్ని పరిశీలించారు. ఏడుపాయలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అదనపు కలెక్టర్ నగేష్, అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయునికి సంఘ నివాళి



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ డిసెంబర్ 24.** ఇటీవల మృతి చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు గాదె ఉమామహేశ్వరరావు కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఘనంగా నివాళి అర్పించిం ది.ఆదివారం సత్తుపల్లి లోని ఉమామహేశ్వరరావు స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటం వద్ద సంఘ నాయకులు పుష్పాంజలి సమర్పించి సంతాపం తెలియ చేసారు.ఉద్యోగ జీవితాన్ని అంకిత భావంతో,విశ్రాంత జీవితాన్ని సేవా భావంతో గడిపిన నిస్వార్థ వ్యక్తిగా ఉమామహేశ్వరరావు పలువురికి ఆదర్శంగా నిలిచారని సంఘం సత్తుపల్లి యూనిట్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి,బద్రుద్దీన్ పేర్కొన్నారు.ఈ సంతాప కార్యక్రమంలో సంఘ నాయకులు రామిశెట్టి సుబ్బారావు, సాంబశివరెడ్డి,ఏయస్.ప్రకాశరావు,బొడెపుడి బాబు,వెంకట్రామిరెడ్డి,సత్యనారాయణ,జివి.రమణ,దొడ్డా కృష్ణయ్య,నారాయణ రెడ్డి,మధుసూదన రాజు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ముస్లిం నిరుపేద మహిళా వివాహనికి 50 కేజీల బియ్యం అందచేసిన మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్

### పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ప్రజా సేవకుడు




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట డిసెంబర్ 23,** మెదక్ జిల్లా చేగుంట పట్టణానికి చెందిన ముస్లిం మైనార్టీ వర్గనికి చెందిన మహమ్మద్ మౌలానా మనుమరాలు షేక్ సన వివాహానికి చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ 50 కేజీల బియ్యం ఆర్థిక సాయం చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, వేణు,రవి,కృష్ణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.


# సర్వ మతాలను గౌరవించడమే బి.ఆర్.ఎస్.అభిమతం

### :- సండ్ర వెంకటవీరయ్య( సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే)



**సత్తుపల్లి,మన ప్రజాప్రతినిధి న్యూస్ డిసెంబర్ 24.** సర్వ మతాలను గౌరవించడమే బి.ఆర్.ఎస్.పార్టీ అభిమతమని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు.మంగళవారం వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో నిర్వహించిన బి.ఆర్.ఎస్.మండల నేతల సమావేశంలో పాల్గొన్న సండ్ర మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం ఒక్కటేనని అధర్మంపై ధర్మం తుదకు గెలుస్తుందన్నారు.క్రిస్టమస్ సందర్భంగా పాస్టర్లుకు,జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంపిణీ చేశారు. ముందుగా మర్లపాడు గ్రామానికి చెందిన పాస్టర్ పిల్లి జగన్ మోహన్ రావు కు సండ్ర వెంకటవీరయ్య మిఠాయిలు పంపిణీ చేసి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపే వేడుకను ప్రారంభం చేశారు.ఈ కార్యక్రమంలో:- సత్తుపల్లి పురపాలక సంఘం అధ్యక్షులు కూసంపూడి మహేష్,వినుకొండ వెంకటేశ్వరరావు,మాజీ ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు, బి.ఆర్.ఎస్.మండల కార్యదర్శి కంటే వెంకటేశ్వరరావు, రామన్నపాలెం,కల్లూరుగూడెం గ్రామాల మాజీ ఎంపీటీసీ లు పుచ్చకాయల శంకర్ రెడ్డి,శ్రీనివాసరెడ్డి,గొర్ల రామ్మోహన్ రెడ్డి,వెంకటకృష్ణా రెడ్డి,మందపాటి బాబురెడ్డి ,నూనె హరిబాబు,మారాజు సురేష్, యర్రా రమేష్,చెల్లు సత్యం,జాబిశెట్టి కోటేశ్వరరావు,వేణుగోపాల్ రెడ్డి,మందపాటి మహేశ్వర రెడ్డి,వెంకటరెడ్డి,శ్రీధర్,కొండపల్లి రాంబాబు,విస్సంపల్లి మోహన్ రావు,కుంచపర్తి మాజీ సర్పంచ్ కొరకొప్పు వెంకటేశ్వరరావు,పుట్టా విశ్వనాథం,లచ్చన్నగూడెం సహకార సంఘం అధ్యక్షులు గండ్ర సోమిరెడ్డి,దూబా శ్రీనివాసరెడ్డి,రాము,విజయ్, నాగరాజు,చౌడవరం తండా మాజీ సర్పంచ్ రామదాసు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమగ్రతకు తీవ్ర ఆటంకం: ఎస్.ఐ.ఆర్ .జి.వై.ఎఫ్ నేత చీళ్ళ




**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ డిసెంబర్ 24.** ప్రతిపక్షాలు రోజు అంబేడ్కర్, అంబేడ్కర్, అంబేద్కర్, అంబేద్కర్ ,అనే బదులు, దేవుణ్ణి స్మరించుకుంటే, స్వర్గప్రాప్తి కలిగి, పుణ్యఫలం దక్కుతుందని రాజ్యసభ సాక్షిగా, కేంద్ర హెూంశాఖామంత్రి, అమిత్ షా మాట్లాడడం, ఆయనలో దాగివున్న అసూయ , విద్వేషాలను తెలియజేస్తు న్నాయని, ఈ వ్యాఖ్యలు, దేశసమగ్రతకు తీవ్ర ఆటంకమని, వీటిని తీవ్రంగా ఖండిస్తున్నామని," సౌత్ ఇండియా రాహుల్ గాంధీ యూత్ ఫోర్స్ నాయకులు చీళ్ళ నాగేశ్వరరావు, పసల, ఏడుకొండలు ,ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.దేశపౌరుల ప్రాథమిక హక్కులు, మానవహక్కుల రక్షణ, . ఎస్ సి ,ఎస్టి, మైనారిటీల రక్షణ, ప్రజస్వామ్య పరిరక్షణతో విరాజిల్లుతూ, ప్రపంచ దేశాల మన్ననలు పొందుతున్న మన ""రాజ్యాంగం"" మహెూన్నతమైందని, దీని రూపకర్త స్వర్గయ """బాబాసాహెబ్ అంబేద్కర్""""" దేశ ప్రజానీకానికి నిజమైన దేవుడని, ఆయనను స్మరించు కోవడం మన కనీస భాద్యత అని, ఇందుకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించినా వారు కనుమరుగు కాక తప్పదని చీళ్ళ నాగేశ్వరరావు సున్నితంగా హెచ్చ రించారు.పార్లమెంట్ గేటు దగ్గర నిరసన వ్యక్తం చేస్తున్న ఇండియాకూటమి ఎం.పి. లపై బి.జె.పి. ఎం.పీలు గూండాగిరి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

# పెద్దగట్టు జాతర ప్రాంగణాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్





**మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా** దురాజ్ పెల్లి చివ్వెంలాత్వరలో జరగనున్న దురాజుపల్లి పెద్దగట్టు జాతర పరిసరాలను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఈరోజు పరిశీలించారు.జాతర పరిసరాలను, దేవాలయ ప్రదేశాన్ని, రోడ్డు మార్గాలను, భక్తులు వేచి ఉండే స్థలాలు వాహనాల పార్కింగ్ ప్రవేశాల స్థితిగతులను ఎస్పీ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగినదని ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లి జాతరను ప్రశాంతంగా నిర్వహిస్తామని, పెద్దగట్టు జాతర యొక్క పోలీసు బందోబస్తు కావాల్సిన ఏర్పాట్లను పరిశీలించాలని స్థానిక పోలీస్ అధికారులకు, స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు తెలిపినారు, జాతీయ రహదారి వెంట వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇతర శాఖల అధికారులతో కలిసి సమన్వయంగా పని చేయాలని తెలిపారు. జాతర ప్రాంగణంలో కావాల్సిన రక్షణ ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళిక రూపొందించుకోవాలని ఇతర శాఖలతో సమన్వయంతో ముందుకెళ్లాలని సిబ్బందికి సూచించారు. బందోబస్తు ప్రణాళిక పై స్పెషల్ బ్రాంచ్ దృష్టి పెట్టి పని చేయాలని అన్నారు.అనంతరం దైవ దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు.
ఎస్పీ వెంట డి.ఎస్.పి రవి, సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, స్థానిక ఎస్సై మహేశ్వర్, సిబ్బంది ఉన్నారు.

# విద్యుత్ శాఖ డి.ఈ కు వినతి పత్రం అందజేసిన కాపిరెడ్డి నాదముని రెడ్డి



**మనప్రజాప్రతినిధి //రేణిగుంట,** రేణిగుంట మండలం వెంకటాపురం పంచాయతీలోని అన్నాస్వామి పల్లి, అల్లివెట్ట,తిమ్మాయుగుంటలోని విద్యుత్ సమస్యలపై సోమవారం కరకంబాడిలో విద్యుత్ శాఖ డీఈ నిర్వహించిన కార్యక్రమంలో వెంకటాపురం పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కాపీ రెడ్డి నాదముని రెడ్డి డి ఈ కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాదముని రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో విద్యుత్ సమస్యలు అధికంగా ఉన్నాయని అన్నారు. సమస్యలను ఎమ్మెల్యే సుధీరన్న ద్వారా విద్యుత్ అధికారులకు గతంలో కూడా సమాచారం అందించామని తెలిపారు.
మళ్లీ విద్యుత్ అధికారులు నిర్వహించిన కార్యక్రమంలో నేరుగా సమస్యలను అధికారుల దృష్టికి తేవాలని ఉద్దేశంతోనే అర్జీ ఇచ్చామని అన్నారు. అధికారులు సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు భాస్కర్ రెడ్డి, పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

# సినీనటులు, ప్రతిపక్ష పార్టీలు ప్రజల పట్ల బాధ్యత గా వ్యవహరించాలి, బాధిత కుటుంబానికి న్యాయం చేస్తున్న సియం అభినందనీయుడు: ఎస్.ఐ.ఆర్ .జి.వై.ఎఫ్ నేత చీళ్ల నాగేశ్వరరావు



**సత్తుపల్లి మన ప్రజా ప్రతినిధి న్యూస్ డిసెంబర్ 24.** హైదరాబాదులోని సంధ్యా థియేటర్ సంఘటనకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి సినీ నటు నటుడు అల్లు అర్జున్ క్యారెక్టర్ ను తక్కువ చేయలేదని ,టార్గెట్ కూడా చేయలేదని చట్ట ప్రకారం బాధిత కుటుంబానికి న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాడని సౌత్ ఇండియా రాహుల్ గాంధీ యూత్ ఫోర్స్ నాయకులు చీళ్ళ నాగేశ్వరరావు,పసల ఏడుకొండలు మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు పోలీసుల అనుమతి లేకుండా సినిమాకు వచ్చి జనంలో అలజడి సృష్టించడం వల్ల రేవతి చనిపోయిందని రేవతి కుమారుడు శ్రీతేజ్ చావు బతుకుల్లో కొట్టుమిట్టాడుతున్నాడని కనీసం ఆ కుటుంబాన్ని అల్లు అర్జున్ పరామర్శించి శ్రీ తేజ్ కు దగ్గరుండి వైద్యం చేయించాల్సింది పోయి బెయిల్ మీద బయటకు వచ్చి కోర్టు నిబంధనలు విస్మరించి ప్రెస్ మీట్ లు పెట్టి సుద్దపూస మాటలు చెబుతూ సన్నాయి నొక్కులు నొక్కడం ఆయన అతి తెలివి, అహంకారానికి నిదర్శనమని బాధితులకు అండగా ఉండాల్సిన సినీ సెలబ్రిటీలు బిజెపి బీఆర్ఎస్ నాయకులు అల్లు అర్జున్ కు వత్తాసు పలకడం వారి అవివేకానికి నిదర్శనమని పుష్ప-2 కు 300 కోట్ల రెమ్యూనరేషన్ తీసుకున్నాడు అంటున్న అల్లు అర్జున్ ఆ మొత్తం ఆ కుటుంబానికి ఇచ్చి వారికి జీవితాంతం అండగా ఉండాలని వారు డిమాండ్ చేశారు.అలాగే సినీనటుల ఇళ్ళపై దాడుల ను తీవ్రంగా ఖండించారు.చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై పోలీసులు కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు..

# ఉద్యోగ అవకాశాలు

**అమర రాజా బ్యాటరీ కంపెనీ మహబూబ్నగర్ లో పని చేయుటకు దరఖాస్తుల స్వీకరణ**



**మన ప్రజా ప్రతినిధి// మద్దూరు డిసెంబర్ 24** మద్దూరు మండలం కొడంగల్ నియోజక వర్గంలోని మహిళలకు మాత్రమే ఉద్యోగ అవకాశంవిద్యార్హత: పదో తరగతి పాసైన వారు మరియు వయస్సు:18 నుండి 25 సంవత్సరాల వయసు కలిగిన మహిళలు 30 రోజులపాటు తిరుపతిలో శిక్షణ శిక్షణ కాలానికి 12000 వేల రూపాయల స్టైపండ్అమరరాజు బ్యాటరీ కంపెనీలో పనిచేసే సమయంలో ఐదు రూపాయల భోజన అవకాశం.15000 వేల వేతనంతో ప్రారంభం మహిళల ఎంపిక తేదీ 27.12.2024. స్థలం కాడ ఆఫీస్ కోడంగల్ ఇట్టి అవకాశాన్ని మద్దూరు మండల నిరుద్యోగ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మద్దూరు మండల మహిళ సమాఖ్య ప్రాజెక్టు మేనేజర్ నారాయణ కోరారు.

## క్రిస్మస్ కానుకను అందజేసిన డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్

**డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ మహిళా నాయకురాలు భారతి ఆధ్వర్యంలో మహిళలకు క్రిస్మస్ కానుకలు అందజేశారు**

**క్రైస్తవులందరూ క్రిస్మస్ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలలి ఉప మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త**





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్**

క్రిస్మస్ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని జరుపుకోవాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు మంగళవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ నివాసంలో 8వ డివిజన్ మహిళా నాయకురాలు భారతి మరియు డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ మహిళ నాయకురాలు భారతి ఆధ్వర్యంలో మహిళలకు క్రిస్మస్ కానుక అందజేసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది సాంస్కృతిక పండగ ప్రతి ఏటా క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా అంగరంగ వైభవంగా జరుపుకుంటారని ఆయన తెలిపారు ఏసుక్రీస్తు ప్రభువు పాపులను రక్షించడానికి ఈ లోకానికి వచ్చిన సంరక్షకుడని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వసంత వనిత సవిత గౌడ్ మౌనిక హారిక రజిత పద్మ రాణి డివిజన్ మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ చైతన్య పాఠశాల ఖమ్మం ముస్తఫానగర్ నందు ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా**

స్థానిక శ్రీ చైతన్య పాఠశాల ముస్తఫా నగర్ ఖమ్మం నందు సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఏంజిల్స్ ,శాంటా క్లాస్ వేషాధరణాలలో పాఠశాలకు హాజరయ్యారు.పాఠశాల ప్రిన్సిపల్ ఇస్మాయిల్ విద్యార్థులకు తల్లిదండ్రులకు క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియచేశారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిరహించారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇన్చార్జి అజిత,ప్రీ ప్రైమరీ ఇన్చార్జి సంధ్య,డీన్ ప్రవీణ్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య ,డీజీఎం చేతన్ ,ప్రీ ప్రైమరీ కోర్డినేటర్ గౌతమి , ప్రైమరీ కోర్డినేటర్ పార్వతి , హై స్కూల్ కోర్డినేటర్ కృష్ణారావు విద్యార్థులకు,తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు.

# విజయవంతంగా వందే భారత్ స్లీపర్ ట్రయల్ రన్



**గ్వాలియర్:** ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ప్యాసింజర్ ట్రెయిన్‌ను విజయవంతంగా పరీక్షించారు. మధ్యప్రదేశ్‌లోని కజురహో–ఉత్తరప్రదేశ్‌లోని మహోబా రైల్వే స్టేషన్ల మధ్య రెండు రోజులపాటు ట్రయల్‌రన్ నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం చెన్నై ఐసీఎఫ్ నుంచి కజురహో చేరిన వందేభారత్ స్లీపర్ రైలు.. శనివారం అక్కడి నుంచి మహోబాకు చేరుకున్నది. మరుసటి రోజు కజురహో నుంచి తిరిగి మహోబాకు వచ్చింది.

ఎస్‌ఆర్‌డీవో ఆధ్వర్యంలో జరిగిన ఈ ట్రయల్ రన్‌లో రైల్వే టెక్నికల్ టీమ్‌తోపాటు, ఐసీఎఫ్ అధికారులు కూడా పాల్గొన్నారు. ఈసందర్భంగా కజురహోకు వెళ్తున్న సమయంలో గంటకు 115 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లిన రైలు.. తిరుగు ప్రయాణంలో 130 కి.మీ. వేగంతో నడిచింది. ఈ సందర్భంగా అధికారులు సాంకేతిక అంశాలను పరిశీలించారు. అయితే వందేభారత్ రైలును గంటకు 160 నుంచి 200 కి.మీ. స్పీడ్‌తో వెళ్లేలా తయారుచేశారు. కాగా ఈ రైలు వచ్చే ఏడాది అందుబాటులోకి తీసుకురావాలని ఇండియన్ రైల్వే భావిస్తున్నది. దీనికోసం పది రైళ్లను సిద్ధం చేస్తున్నది.వందే భారత్ స్లీపర్ రైలుకు చాలానే ప్రత్యేకలున్నాయి. విమానం తరహాలో ప్రయాణికులు ఈ రైలులో సౌకర్యాలుంటాయి. ఈ రైలు ముందు విలాసవంతమైన హొటల్స్ సైతం దిగదుడుపేనని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లనున్నది. వందే భారత్ స్లీపర్ రైలులో ఒకేసారి 823 మంది ప్రయాణికులు ప్రయాణించేందుకు అవకాశం ఉంటుంది. ఇందులో ఒక ఫస్ట్ ఏసీ కోచ్, నాలుగు సెకండ్ ఏసీ, 11 థర్డ్ ఏసీ కోచ్‌లు ఉంటాయి.గంటకు 160 కిలోమీటర్ల వేగంతో..ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. దాంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనున్నది. రైలులో ఫైర్ సేఫ్టీతో పాటు ప్రతి బెర్త్ వద్ద అత్యవసర స్టాప్ బటన్స్ సైతం ఉంటాయి. ప్రయాణికులు సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు బెర్తులను మెరుగైన కుషన్‌తో ఏర్పాటు చేశారు. అప్పర్ బెర్తులు ఎక్కేలా మెట్లు ఏర్పాటు చేశారు. దాంతో ప్రయాణికులకు సరికొత్త అనుభవాన్ని అందించనున్నాయి. అలాగే, రైలులో అత్యాధునిక సేవలు అందించనున్నారు. బయో వాక్యూమ్ టాయిలెట్లు, టచ్ ఫ్రీ ఫిట్టింగ్‌లు, షవర్ క్యూబికల్స్, ఆటోమేటిక్ డోర్లు, జీపీఎస్ ఆధారిత డిస్‌ప్లేలు, ఛార్జింగ్ సాకెట్లు వంటి సౌకర్యాలు ఈ మరింత ఆకర్షణీయంగా ఏర్పాటు చేస్తున్నది. రైలులో ఆటోమేటెడ్ డోర్లు ఏర్పాటు చేశారు. టాయిలెట్‌లో ఎలాంటి బయటన్ నొక్కకుండానే నీళ్లు వస్తాయి. ఒక కోచ్ నుంచి మరో కోచ్‌లోకి వెళ్లేందుకు ఆటో మేటిక్ డోర్లు ఏర్పాటు చేశారు. ప్రతి కోచ్‌లో ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ యూనిట్ సైతం ఉంటుంది.

ప్రతి కోచ్‌లో సీసీ కెమెరాలు..ప్రతి కోచ్‌లోనూ సీసీ కెమెరాలు ఉంటాయి. చార్జింగ్ పెట్టుకునేందుకు ప్రతి బెర్త్ వద్ద సాకెట్ ఉంటుంది. అలాగే, బెర్త్ వద్ద చిన్న లైట్ సైతం ఉంటుంది. దాంతో ఎవరైనా బుక్‌లు, పేపర్ చదువుకునేందుకు అవకాశం ఉంటుంది. సేఫ్టీ 'కవచ్' సిస్టమ్, బ్లాట్ ప్రూఫ్ బ్యాటరీ, 3 గంటల ఎమర్జెన్సీ బ్యాకప్ ప్రయాణికుల భద్రతను నిర్ధారిస్తాయని రైల్వేశాఖ పేర్కొంది. అయితే, వందే భారత్ తొలి రైలు ట్రయల్ రన్ మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో జరుగనున్నది తెలుస్తున్నది. రైల్వే డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ పర్యవేక్షణలో ట్రయల్ జరుగనున్నది. రైలు స్థిరత్వం, వైబ్రేషన్, డైనమిక్ పనితీరును ట్రయల్స్‌లో అంచనా వేయనున్నారు.

# రోజూ ఉదయం ఖాళీ కడుపుతో రన్నింగ్ చేస్తే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..!



**హైదరాబాద్ :** మనం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ పౌష్టికాహారాన్ని తీసుకోవడంతోపాటు వ్యాయామం చేయాలన్న సంగతి తెలిసిందే. అయితే చాలా మంది ఉదయం నిద్ర లేచేందుకు బద్దకం వహిస్తుంటారు. దీంతో సాయంత్రం సమయంలో వ్యాయామం చేస్తుంటారు. కానీ వ్యాయామం ఉదయం చేస్తేనే ఎక్కువ ఫలితం ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఉదయం ఖాళీ కడుపుతో వ్యాయామం చేయడం వల్ల శరీరం ఎక్కువ క్యాలరీలను ఖర్చు చేస్తుందని వారు అంటున్నారు. ఇక ఉదయం పరగడుపునే రన్నింగ్ చేయడం వల్ల అద్భుతమైన లాభాలు ఉంటాయని వారు అంటున్నారు. పరగడుపునే రన్నింగ్ చేస్తే పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని, అలాగే అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చని వారు చెబుతున్నారు.కొవ్వు వేగంగా కరుగుతుంది..రోజూ ఉదయం ఖాళీ కడుపుతో వ్యాయామం చేయడం వల్ల శరీరంలోని కొవ్వు మరింత వేగంగా కరుగుతుంది. కండరాలు, ఇతర ప్రదేశాలలో ఉండే గ్లూకోజ్ నిల్వలు త్వరగా ఖర్చువుతాయి. దీంతో శరీరం శక్తి కోసం కొవ్వు మీద ఆధారపడుతుంది. కనుక ఉదయం కాస్త సేపు రన్నింగ్ చేసినా చాలు ఎక్కువ మొత్తంలో కొవ్వు కరిగిపోతుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. త్వరగా బరువు తగ్గాలని చూస్తున్నవారు ఉదయం ఖాళీ కడుపుతో రన్నింగ్ చేస్తే ఫలితం ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అలాగే ఈ విధంగా చేయడం వల్ల ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. దయాబెటిస్ ఉన్నవారికి ఇది ఎంతగానో మేలు చేస్తుంది. దీని వల్ల శరీరం ఇన్సులిన్‌ను మరింత సులభంగా గ్రహిస్తుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. దయాబెటిస్ ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు రోజూ రన్నింగ్ చేస్తే దయాబెటిస్‌ను వెనక్కి మళ్లించే చాన్స్ ఉంటుందని అంటున్నారు.కండరాల దృఢత్వం..ఇక ఉదయం ఖాళీ కడుపుతో రన్నింగ్ చేయడం వల్ల కండరాలు సైతం దృఢంగా మారుతాయి. దీంతో కండరాలు మరింత శక్తిని వినియోగించుకుంటాయి. దీని వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. రోజంతా ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. బద్దకం తగ్గుతుంది. నీరసం, అలసట ఉండవు. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. రోజంతా యాక్టివ్ గా పనిచేస్తారు. ఎంత పనిచేసినా అలసట అనిపించదు. కొందరికి శరీరంలో ఎంత ప్రయత్నించినా కరగని మొండి కొవ్వు ఉంటుంది. అది సైతం ఉదయం ఖాళీ కడుపుతో రన్నింగ్ చేయడం వల్ల కరిగిపోతుంది. దీంతో త్వరగా బరువు తగ్గవచ్చు.మానసిక ఆరోగ్యానికి..ఉదయం ఖాళీ కడుపుతో రన్నింగ్ చేయడం వల్ల మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. చక్కగా నిద్ర పడుతుంది. మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. హార్మోన్ల అసమతుల్యత ఉన్నవారు రోజూ ఉదయం ఖాళీ కడుపుతో రన్నింగ్ చేస్తే ఎంతో మేలు జరుగుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీంతో హార్మోన్లు సరిగ్గా పనిచేస్తాయి. ఇది స్త్రీ, పురుషుల్లో సంతానం కలిగే అవకాశాలను పెంచుతుంది. సంతానం కోసం చూస్తున్న దంపతులు ఉదయం రన్నింగ్ చేస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయని సైంటిస్టులు సైతం చెబుతున్నారు. ఇలా రోజూ ఉదయం ఖాళీ కడుపుతో రన్నింగ్ చేయడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# రోజూ ఉదయాన్నే టమాటా సూప్‌ను తాగితే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..?



**హైదరాబాద్ :** చలికాలం చాలా మంది సహజంగానే తమ శరీరాన్ని వెచ్చగా ఉంచుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. అందులో భాగంగానే వేసుకునే దుస్తులతోపాటు తీసుకునే ఆహారంలోనూ అనేక మార్పులు చేస్తుంటారు. ఇక ఆహారాల విషయానికి వస్తే వారు సూప్‌లను బాగా తాగుతుంటారు. సూప్‌లను చలికాలంలో తాగడం వల్ల శరీరం వెచ్చగా ఉంటుంది. దీంతోపాటు శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే చలికాలంలోనే కాకుండా ఇతర ఏ సీజన్‌లో అయినా సరే టమాటా సూప్‌ను తాగితే మనకు అనేక లాభాలు కలుగుతాయి. ముఖ్యంగా టమాటా సూప్‌ను రోజూ ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌కు ముందు తీసుకుంటే మంచిది. దీంతో అనేక పోషకాలను పొందవచ్చని, ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. టమాటా సూప్ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని వారు అంటున్నారు.ఇమ్యూనిటీ పవర్..టమాటా సూప్‌లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఒక టమాటా ద్వారా మనకు సుమారుగా 7 గ్రాముల మేర కార్బొహైడ్రేట్లు, 2 గ్రాముల ఫైబర్, 1.6 గ్రాముల ప్రోటీన్లు లభిస్తాయి. అలాగే టమాటాల్లో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. దీంతోపాటు విటమిన్లు సి, కె, ఇ కూడా టమాటాల్లో సమృద్ధిగానే ఉంటాయి. అలాగే క్యాల్షియం, సెలీనియం, పొటాషియం అధిక మొత్తాల్లో ఉంటాయి. ఇవన్నీ మనకు పోషణను, శక్తిని అందిస్తాయి. మనకు రోగాలు రాకుండా చూస్తాయి. టమాటాలను ఉడకబెట్టడం వల్ల వాటిల్లో ఉండే లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ శాతం పెరుగుతుంది. ఇది ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఇన్‌ఫెక్షన్లు సైతం తగ్గుతాయి.గుండె ఆరోగ్యానికి..టమాటాల్లో ఉండే లైకోపీన్, పొటాషియం గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. టమాటా సూప్ తాగడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. టమాటాల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. కంటి సంబంధించిన సమస్యలను తగ్గిస్తుంది. టమాటా సూప్‌ను తాగుతుంటే చర్మం సైతం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మంపై ఉండే మొటిమలు, మచ్చలు తగ్గిపోతాయి. చర్మం కాంతివంతంగా మారి, మృదువుగా ఉంటుంది. చలికాలంలో టమాటా సూప్‌ను తాగితే చర్మం పగలకుండా చూసుకోవచ్చు. చర్మం తేమగా ఉంటుంది.ఎముకల ఆరోగ్యానికి..టమాటాల్లో ఉండే లైకోపీన్ యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది ఫ్రీ ర్యాడికల్స్ ను నిర్మూలిస్తుంది. దీంతో కణాలు డ్యామేజ్ అవకుండా ఉంటాయి. అలాగే ఎముకల్లో సాంద్రత పెరుగుతుంది. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే ఆర్థరైటిస్, ఆస్టియో పోరోసిస్ వంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. టమాటాల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. టమాటా సూప్ ను రోజూ ఉదయం తాగుతుంటే మలబద్దకం సమస్య ఉండదు. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా ఈ సీజన్‌లో టమాటా పొందవచ్చు.

## జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ గురు స్వామి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం

**మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త,కారంగులశంకర్ గౌడ్**

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాలాజీ నగర్ మార్కెట్ లైన్ ఎల్లమ్మ దేవాలయం సమీపంలో మల్లన్న దేవాలయం పక్కన మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ గురు స్వామి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, మాజీ సర్పంచ్ కారంగుల శంకర్ గౌడ్, రెడ్డి శెట్టి మహేష్ గుప్తా, బల్లి శ్రీనివాస్,అశోక్ గుప్తా,బాచుపల్లి దయాకర్ చారి, బాచుపల్లి రమేష్ చారి,కార్పొరేటర్లు కొత్తడి సాయి, ప్రజా ప్రతినిధులు కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు బంధుమిత్రులు పాల్గొని స్వామి వారిని మనసారా స్మరించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

